
# పిడుగుపాటుకు పాడి ఆవు మృతి


పంచినామా చేస్తున్న పశువైద్య సిబ్బంది

**మాడ్గుల, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పిడుగు పడి పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని ఆర్కపల్లిలో చోటుచేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి తర్వాత కురిసిన భారీ వర్షంలో పిడుగు పడింది. రైతు జమీల్ ఆదివారం సాయంత్రం తన వ్యవసాయం పొలం వద్ద తన పాడి ఆవుల వద్ద పాలు పిత్తుకొని పొలం వద్ద కట్టేసి ఇంటికి వచ్చారు. అర్ధరాత్రి భారీ వర్షం లో పడిన పిడుగు తో ఆవు మృతి చెందింది. సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూసేసరికి ఆవు మృతి చెందినట్లు అని తెలిపారు. పశు వైద్య సిబ్బంది రాజారాములు మృతి పంచినామ చేశారు. పకృతి వైపరీత్యం పథకం కింద తమకు న్యాయం చేయాలని తహసిల్దార్ వినయ్ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ప్రజలకు ప్రజావాణిపై నమ్మకం కలిగించాలి

దరఖాస్తుల పరిశీలనకు క్షేత్రస్థాయికి వెళ్లండి

అధికారులకు మేడ్చల్ కలెక్టర్ ఆదేశం

2



ఆర్భాటంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంగణ ముఖద్వారం


రూ.కోటి వ్యయంతో నిర్మించిన రైతుబజార్ షెడ్లు ఖాళీగా ఉన్న దృశ్యం

# ఆరంభ శూరత్వం.. ఆపై అలసత్వం

- రూ.7.50 కోట్ల వ్యయంతో ప్రతిపాదన
- మూడేళ్ల క్రితం శంకుస్థాపన
- పనులు మొదలుపెట్టి అంతలోనే నిలిపివేత
- కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవటమే కారణం
- రూ.కోటి వ్యయంతో రైతు బజారు నిర్మాణం
- కొద్దికాలం కొనసాగిన క్రయవిక్రయాలు
- జీరో వ్యాపారుల బెదిరింపులతో వెనక్కువెళ్లిపోయిన రైతులు
- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మిస్తేనే
- పండ్లు, మటన్ మార్కెట్ తరలిస్తామంటున్న వ్యాపారులు
- నిరుపయోగంగా మారిన రైతు బజారు షెడ్లు
- తాండూరులో కోటి రూపాయల ప్రజాధనం వృధా


పునాదుల దశలోనే నిలిచిపోయిన నిర్మాణ పనుల దృశ్యం

**(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)**

జిల్లాలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఆరంభసూరత్వంగా మిగిలిపోతున్నాయి. ఫలితంగా కోట్లాది రూపాయల ప్రజాధనం నిరుపయోగమవుతోంది. తాండూరులో రూ.కోటి ఖర్చు పెట్టి నిర్మించిన రైతుబజార్‌ను కనీసం ఆర్నెల్లలోపే నిరపయోగంగా మార్చేసిన వైనం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా కనిపిస్తోంది. సకల హంగులతో ఇంటిగ్రెటెడ్ మార్కెట్‌ను నిర్మిస్తామని ఆదరబాదరగా రైతుబజార్‌లో పలు కట్టడాలను కూల్చివేశారు. మూడేండ్ల క్రితం రూ.7.50 కోట్ల వ్యయంతో ఇంటిగ్రెటెడ్ మార్కెట్‌కు శంకుస్థాపన చేశారు. కొద్ది రోజులు కూడా పనులు చేపట్టకుండానే నిలిపివేశారు. అటు విలువైన రైతుబజార్‌ను పనికి రాకుండా చేయడమే కాకుండా సమీకృత మార్కెట్ నిర్మాణం పునాదులకే పరిమితం చేసి ప్రజాధనం వృథా చేశారు. జిల్లాలో ప్రధాన వ్యాపార కేంద్రమైన తాండూరులో 2016లో మంత్రి మహేందర్‌రెడ్డి రైతుబజార్ నిర్మాణానికి రూ.కోటి విడుదల చేశారు. రైతుబజార్ నిర్మాణ సమయంలో

### కమీషన్ వ్యాపారుల షరతులు

తాండూరు రైతుబజార్ నిర్మాణ పనులు చకచకా సాగినా ఉపయోగంలోకి తీసుకువచ్చేందుకు నానా తంటాలు పడ్డారు. ఈ బజార్‌లో రైతులు కూరగాయలు అమ్మకుండా దళారులు అడ్డుపడ్డారు. రెండేండ్ల పాటు వివాదం నెలకొంది. 2021-22లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ విఠల్‌నాయక్, పాలకవర్గం, పోలీసులు జోక్యం చేసుకొని రైతుబజార్‌ను ఉపయోగంలోకి తెచ్చారు. కరోనా సమయంలో కొద్ది రోజుల పాటు అమ్మకాలు చేపట్టారు. రైతుల వ్యవహారంలో జోక్యం చేసుకోవద్దని దళారులను హెచ్చరించారు. పోలీసు బందోబస్తు మధ్య రైతుబజార్ నడిపించారు. ఈ ప్రదేశంలో మూడు భారీ షెడ్లు, నాలుగు గోదాములు, విశాలమైన ఆవరణ, పార్కింగ్ ప్రదేశం, నిలువ నీడనిచ్చే చెట్లు, మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం కల్పించారు. రైతుబజార్‌ను ఇంటిగ్రెటెడ్ మార్కెట్‌గా మార్చితే తాము కూడా అమ్మకాలు చేపతామని కొంతమంది కమీషన్ ఏజెంట్లు డిమాండ్ చేయడంతో మార్కెట్ పాలకవర్గం దిగివచ్చింది. ఇంటిగ్రెటెడ్ మార్కెట్ ఏర్పాటు చేస్తే కూరగాయలు, పండ్లు, మటన్, చికెన్, ఫిష్ మార్కెట్‌లను ఇక్కడకు తరలిస్తామని వారు స్పష్టం చేశారు. దాంతో అధికారులు అంగీకరించారు. నూతనంగా నిర్మించిన రైతుబజార్‌లో కొన్నింటిని కూలదోశారు. ఇంటిగ్రెటెడ్ మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

అక్కడ ఉన్న పశువుల సంతను పట్టణ శివారులో ఖాంజాపూర్ మార్కెట్ గిడ్డంగుల వద్దకు తరలించారు. అక్కడ సరైన వసతులు లేక రైతులు, దళారులు ఇబ్బందులు పడుతున్నారు.

### రైతులపై దాడులు

లైసెన్స్ ఫీజులు ఎగవేస్తూ జీరో దందా చేస్తున్నవారు రైతులపై పలుమార్లు దాడులకు పాల్పడ్డారు. నిత్యం మార్కెట్లో గొడవ లకు పాల్పడ్డారు.

మిగతా 4లో

• పంచాయతీ గూడు గోడు

# ఆరుబయటే విధులు


ఆరుబయట విధులు పంచాయతీ నిర్వహిస్తున్న సిబ్బంది


అసంపూర్తిగా నిర్మాణమైన పంచాయతీ భవనం

4

- కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 22 లక్షలు మంజూరు
- రెండున్నరేళ్ల క్రితం శంకుస్థాపన
- రూ. 7.70 లక్షలు తొలి చెక్కు విడుదల
- పత్తా లేని కాంట్రాక్టర్
- అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు
- అద్దె భవనం నుంచి సిబ్బందిని ఖాళీ చేయించిన యజమాని
- గత్యంతరం లేక అసంపూర్తి భవనంలోకి కార్యాలయం తరలింపు
- విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఆరుబయట కార్యకలాపాలు
- భవనానికి తలుపులు లేకపోవడంతో ప్రశ్నార్థకంగా మారిన రికార్డుల భద్రత
- రాత్రిళ్లు మందు బాబులకు ఆలవాలంగా మారిన భవనం
- కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇస్తాం : ఏఈ



పునర్జన్మ పేరుతో సిపిఆర్ చేసి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## గుండెపోటుకు 'పునర్జన్మ'

కలెక్టరేట్‌లో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం

## సవాళ్లు ..ప్రతి సవాళ్లు

- ఎల్లమ్మ ఆలయం సాక్షిగా నేతల రచ్చ
- ఆలయాల అభివృద్ధిని విస్మరిస్తున్నారని సబితా ఇంద్రారెడ్డిపై బిజెపి మండిపాటు
- కేంద్రం ఏం పట్టించుకుంటోందని బిఆర్ఎస్ నేతల ఎదురు దాడి
- బహిరగ చర్చలకు పిలుపు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 13 ప్రభాతవార్త:** సూర్యగిరి ఎల్లమ్మ సాక్షి గా బిజెపి, బీఆర్ఎస్ నాయకుల మధ్యన మాటల యుద్ధ చిలికిచిలికి గాలివానగా మారింది. ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలతో మహేశ్వరం నియోజకవర్గంలో వారం రోజులుగా ఈ రెండు పార్టీల మధ్యన పచ్చగడ్డివేస్తే భగ్గుమన్న పరిస్థితితులు నెలకొన్నాయి. భారీ వర్షాల కారణంగా తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల సర్దార్ నగర్ గ్రామాల మధ్య ఉన్న సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయానికి ప్రధాన రహదారి వెంట వెళ్లే భక్తులకు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. దేవాలయాల అభివృద్ధిలోను, భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ను శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తడంతో వివాదం మొదలైంది. దీనిపై స్థానిక బీఆర్ఎస్ నాయ కులు మాజీ సర్పంచ్, తుక్కుగూడ మున్సిపల్ బీఆర్ ఎస్ అధ్యక్షులు జెల్లిలా లక్ష్మయ్య ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిపై, అందెల శ్రీరాములుపై, కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. సబితా ఇంద్రారెడ్డి గతంలో మంత్రిగా సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికోసం భారీగా నిధులు కేటాయించారని, ఆలయ అభివృద్ధి కోసం సబితా ఇంద్రారెడ్డి చిత్తశుద్ధితో పనిచేశారని రావిరాలలోని పెద్ద చెరువు కట్టమరమ్మత్తుతో పాటు ఈ చెరువును సందర్శించే పర్యాటకుల కోసం తగిన సదు పాయాలు కల్పించారని ఆయన గర్తుచేశారు. సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో తుక్కుగూడ మున్సిపాలిటీలో కోట్లాది రూపా యలు ఖర్చుచేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇక చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఏనాడు కూడా ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదని, బిజెపి, కేంద్ర

మిగతా 2లో

# కొత్తగా వచ్చిన వాళ్లకే పార్టీలో పెత్తనమా!

- పార్టీని అంటిపెట్టుకున్న వారి గతేంటి?
- సీనియర్లు కార్యకర్తలగానే ఉండాలా!
- మున్సిపల్ అధ్యక్షుల నియామకంలో నిర్లక్ష్యమెందుకు?
- డిసిసి నియామక ప్రక్రియ సమావేశంలో దుమారం
- తూంకుంట మున్సిపల్‌కు చెందిన సీనియర్ల ధ్వజం


కాంగ్రెస్ పెద్దలతో వాగ్వివాదానికి దిగుతున్న పార్టీ శ్రేణులు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), అక్టోబరు 13, ప్రభాతవార్త :** జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ నియామక ప్రక్రియను ఆ పార్టీ హైకమాండ్ ముమ్మరం చేసింది. సోమవారం క్షేత్రస్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసి డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టింది. ఏఐసిసి కార్యదర్శి, డిసిసి అధ్యక్ష ఎన్నికల జిల్లా పరిశీలకులు డాక్టర్ అంజలి నింబాల్కర్ నేతృత్వంలో శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లిలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్ష పదవి కోసం పలువురు నేతలు తమ దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆశావహులు వేర్వేరుగా మాట్లాడారు. పదవిని ఆశించటంలో తమకు ఉన్నఅర్హతలను విశదీకరించారు. వారికున్న అనుభవాన్ని పార్టీ ప్రముఖుల ముందు విశదీకరించారు. సమావేశం అంతా ముగిసిన తర్వాత మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారే పెత్తనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవారికి పదవులు దక్కకుండా పోతున్నాయని ఆక్రోశించారు. సీనియర్లు కార్యకర్తగానే ఉండాలా అని ప్రశ్నించారు. జూనియర్లు పదవుల్లో కొనసాగటం.. మళ్లీ పదవి కావాలని కోట్లాడటం విచిత్రంగ ఉందన్నారు. అదే విధంగా మున్సిపాల్టీలకు నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ప్రకటించటంలో నిర్లక్ష్యం ఎందుకని పార్టీ పరిశీలకులను నిగ్గదీశారు. ప్రకటించే ముందు సీనియర్ నాయకులకు సమాచారం ఇవ్వరా అంటూ తూంకుంట మున్సిపాల్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎస్.మదుసూదన్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, ఎం.మహేందర్‌యాదవ్ పలువురు నాయకులు పార్టీ కార్యకర్తలతో కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ నియోజకవర్గ నాయకులతోనూ వాగ్వివాదానికి దిగారు. కొత్త మున్సిపాల్టీలకు మాత్రమే కాంగ్రెస్ అధ్యక్షులను ప్రకటించామని, పాత మున్సిపాల్టీలకు కొత్త అధ్యక్షులను ప్రకటించలేదని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డిలు స్పష్టం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎఐసిసి కార్యదర్శి అంజలీ నింబాల్కర్

### దశలవారీ చర్చల తర్వాతే నిర్ణయం అంజలి నింబాల్కర్

ఈ సందర్భంగా డిసిసి అధ్యక్ష ఎన్నికల పరిశీలకులు డాక్టర్ అంజలి నింబాల్కర్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తొలిసారిగ డిసిసి అధ్యక్ష పదవికి క్షేత్రస్థాయిలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఏఐసిసికి నివేదిక సమర్పిస్తామన్నారు. డిసిసి అధ్యక్ష ఎన్నికలో ఎవరి ప్రమేయం ఉండదని, నాయకులతో అభిప్రాయాల సేకరణ, ముఖా ముఖి చర్చ, ఆ తరువాత అన్ని కోణాల్లో దరఖాస్తుల పరిశీలన, దరఖాస్తుదారులతో చర్చ, ఆ తరువాత ఆశావహులపై సర్వే ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి జిల్లా స్థాయిలో నాయకత్వం పటిష్టంగ ఉండాలని పార్టీ జాతీయ నాయకత్వం భావిస్తోందన్నారు. భవిషత్‌లో డిసిసి అధ్యక్షుని ద్వారానే ఎమ్మెల్యే, ఎంపి పోటీకి అభ్యర్థుల గుర్తింపు, టికెట్ల ప్రతిపాదనలు చేసే అవకాశం ఉంటుందన్నారు.

**ఐదు నియోజకవర్గాల్లోనూ సమావేశాలు**

..మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగ డిసిసి అధ్యక్ష పదవి ఎన్నిక కోసం దరఖాస్తుల స్వీకరణకు, నాయకులు,

మిగతా 4లో

**నేనూ రేసులో ఉన్నా : వజ్రేశ్‌యాదవ్**

దీనిలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకవెళ్లటం జరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారం సాధించేలా కాంగ్రెస్ వాదిగ పనిచేయటం జరుగుతుందన్నారు. తాను కూడ డిసిసి అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు దరఖాస్తును అందజేశానన్నారు.

**పనిచేసే వారికి ఇవ్వండి : మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే డిసిసి అధ్యక్ష ఎన్నికలను నిర్వహిస్తుందని, పనిచేసే వారికి ఇవ్వాలని, తాను మాత్రం పోటీలో లేనని స్పష్టం చేశారు.

**పదవి ఉన్నా లేకున్నా పనిచేస్తా : హరివర్ధన్‌రెడ్డి**

డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తాను 22 నెలలుగా డిసిసి అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నట్లు, అధికారం ఉన్నా లేకున్నా, పదవి ఉన్నా లేకున్నా పనిచేస్తానన్నారు. మరోసారి పోటీలో ఉంటున్నట్లు దరఖాస్తును అందజేసినట్లు ఆయన తెలిపారు.

**డిసిసి హామీతోనే పార్టీలోకి వచ్చా : నక్క ప్రభాకర్‌గౌడ్**

రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ తాను ఎన్నికలకు ఆరు నెలల ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు, తనకు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వనున్నట్లు పార్టీ ఇన్‌చార్జి సిఎం రేవంత్‌రెడ్డి వద్ద నాడు తెలిపారని, అవకాశం ఇస్తారని ఆశిస్తున్నట్లు తాను డిసిసి అధ్యక్ష పదవికి పోటీలో ఉంటున్నట్లు తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా పార్టీకి పనిచేస్తానని చేస్తానని అన్నారు.

**కిందిస్థాయి నుంచి ఎదిగా : వేణుగోపాల్‌రెడ్డి**

మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాను 1988నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నట్లు, కింది స్థాయి నుంచి పార్టీ పలు పదవుల్లో పనిచేసినట్లు, ఏబ్లాక్ అధ్యక్షునిగా పనిచేశానని, గ్రామంలో సర్పంచుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ రాణించినట్లు డిసిసి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్లు అవకాశం ఇవ్వాలని కోరారు.

**దళితులకు అవకాశం ఇవ్వాలి : రాపోలు రాములు**

జిల్లా నాయకులు రాపోలు రాములు కూడ తాను డిసిసి అధ్యక్ష పదవికి రేసులో ఉంటున్నట్లు దళితులకు అవకాశం ఇస్తే తనకు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాను కూడ డిసిసి అధ్యక్ష పదవిని ఆశిస్తు దరఖాస్తును అందజేశానని అవకాశం ఇస్తే పార్టీకి మరింత పనిచేస్తానని అన్నారు.

**తరలివచ్చిన నేతలు**

మేడ్చల్ నియోజకవర్గ సమావేశంలో వారితో పాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, బి.బ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, అలియాబాద్ అధ్యక్షులు తుంకి రమేశ్, ఎంసిపల్లి అధ్యక్షులు డి.వెంకటేశ, శ్రీనివాస్‌యాదవ్, సురేందర్, పలువురు జిల్లా, మండలాల, మున్సిపాల్టీల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

## ధాన్యం కొనుగోళ్లలో పొరపాట్లకు తావివ్వద్దు

- గన్ని సంచుల కొరత రాకూడదు
- ఆటోమేటిక్ జాలి మిషన్లు ఉండాలి
- రావులపల్లి, కోతులపూర్‌లలో చెక్ పోస్టులు
- బయట నుంచి ధాన్యం రాకుండా నిఘా
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు దిశానిర్దేశం

2

## ప్రజావాణి వినతులు వినవలె..

అర్జీలను వేగంగా పరిష్కరించండి

అధికారులకు రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశం


ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

2

# పతకాల పంట

### తైక్వాండోలో రచిత్‌కు బంగారు, వెండి మెడల్స్

### షాట్ పుట్‌లో సాయి కిరణ్‌కు బంగారు పతకం


తైక్వాండో చాంపియన్ షిప్‌లో మెరిసిన విద్యార్థి రచిత్

**పరిగి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** తైక్వాండో చాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీలలో ఆర్ఆర్ వరల్డ్ తైకాండో అకాడమీ, పరిగి శ్రీ చైతన్య స్కూల్‌లో 6వ తరగతి విద్యార్థి మేదర రచిత్ క్యోరూగి విభాగంలో వెండి పతకం, పూంసే విభాగంలో బంగారు పతకాలు సాధించాడు. రాష్ట్ర స్థాయి పోటీలలో పరిగి ప్రాంత విద్యార్థి 2 పతకాలు (1 బంగారు, 1వెండి) సాధించడం గర్వకారణం అని ఆర్ఆర్ వరల్డ్ తైక్వాండో అకాడమీ డైరెక్టర్ రాజు మరియు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, టీచర్స్ మరియు పలువురు అభినందించారు. ఈ నెల 12న సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్, నార్సింగి, హైదరాబాద్ నందు సోమాఫిట్ ఇంటర్నేషనల్ ఈ పోటీలను నిర్వహించారు.

### జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో గ్రామీణ విద్యార్థుల ప్రతిభ


బంగారు పతకం సాధించిన సాయికిరణ్

**హస్నాబాద్ యువకుడిని వరించిన బంగారు పతకం**

**దుద్యాల్, అక్టోబర్ 13, ప్రభాత వార్త:** జాతీయ స్థాయి షాట్ ఫుట్ విభాగంలో వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన అల్వాల్ సాయి కిరణ్‌కు సోమవారం బంగారు పతకం వరించింది. 40వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ అండర్-20

మిగతా 4లో


# ప్రజావాణికి 56 ఫిర్యాదులు

## -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్


ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదుల ు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 56 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల ు కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుదీర్,ట్రైనీ కలెక్టర్ హర్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసుచంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదుల ు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, సమస్యల ు సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో పునర్జన్మ పేరుతో సిపిఆర్‌పై అవగాహన



సిపిఆర్ చేసి అవగాహన కల్పించిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పునర్జన్మ పేరుతో సిపిఆర్ చేసి అవగాహన సదస్సు ను నిర్వహించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పునర్జన్మ పేరుతో సిపిఆర్ నిర్వహించి ప్రజావాణికి వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఉమాగౌరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా డిప్యూటీ కలెక్టర్స్ భరీర, మోక్షితలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విశిష్టతను వివరించి సిపిఆర్‌పై అవగాహన లేకపోవటం వల్లనే ప్రాణనష్టం జరుగుతుందని అన్నారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఉమాగౌరి మాట్లాడుతూ పునర్జన్మ వారోత్స వాల్లో భాగంగ వారం రోజుల పాటు అన్ని కళాశాలల్లో, బస్టాండ్‌లలో, రైల్వేస్టేషన్‌లలో పలు చోట్ల అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. నమూనాల ద్వారా శిక్షణ పొందిన డాక్టర్లు శ్రవణ్, వినోద్, శోభనలచే అవగాహన కల్పించారు. దీనిలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి మల్లీశ్వరి అన్ని శాఖల వారికి కూడ సిపిఆర్‌పై అవగాహన కల్పిం చటానికి శిక్షణ అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డాక్టర్లు గీత, శ్రీదేవి, సత్యవతి, చంద్రకళ, వినోద్, వసంతకుమారి, డిప్యూటీ డెమో అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# పొరపాట్లు లేకుండా ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఖరీఫ్ వరి ధాన్యం కొ నుగోలు కేంద్రాలలో, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.

సోమవారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో 2025-2026, ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొ నుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ కోసం సంబంధిత అధికారులతో వరి కొ నుగోలు సన్నాహక సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రా నున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొ నుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులందరూ టార్పాలిన్ కవర్లు ఎక్కువగా ఉంచుకోవాలన్నారు. ఐకెపి, సమ భావన సంఘాల సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొ నుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు,

ధాన్యం సేకరణ వివరాల ు వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీలో పొందు పరచాలన్నారు. కొ నుగోలు రవాణా, డ్రై మిషన్,ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, 17 శాతం

మాయిశ్చరైజ్ ఉండాలని. ఆటోమేటిక్ జాలి మిష న్లు ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాకు రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలనీ, అవీ రావులపల్లి, కోతులపూర్ లలో చెక్ పోస్టులు ఉన్నాయని, ఈ చెక్ పోస్టులలో నిరంతర తనిఖీ ఉండాలని, వేరే రాష్ట్రానికి సంబంధించిన ధాన్యం రాష్ట్రానికి రాకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అ నుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొ నుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్యాడి సెంటర్ల ు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు. కొ నుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీల ు, హమాలీల ు సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొ నుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బులను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,అడిషనల్ ఎస్ పి రాము నాయక్, సివిల్ సప్లయ్ సుదర్శన్ ,డిసిఓ నాగార్జున , పౌర సరఫరా సంస్థ మేనేజర్ మోహన్ కృష్ణ, సంబంధిత

# సాహిత్య సాంస్కృతిక విలువలు పెంచడానికి సంస్థల కృషి ప్రశంసనీయం

## ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి వాసు రావు

**చిక్కడపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త:** నేటి సమాజానికి అనుగుణంగా సాహిత్య సాంస్కృతిక విలువలు పెంచడా నికి సంస్థలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి వాసు రావు అన్నారు. సోమవారం సాహిత్య సంగీత సాంస్కృతిక సమన్వయ సంస్థ ఆధ్వర్యంలో సాహిత్య సంగీత కార్యక్రమం ప్రముఖ కవి, భూగర్భ గనుల శాఖ పూర్వ డైరెక్టర్ డాక్టర్ వి.డి. రాజగోపాల్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై న సాలూరి వాసు రావు మాట్లాడుతూ సాహితీ విలువలు పెంచడానికి కవులు, కళాకారులను పోషించడం ఎంతో విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి, మహాత్మ గాంధి లాల్ బహదూర్ శాస్త్రి, గుర్రం జాషువ, సాలూరి రాజేశ్వర రావు లను స్మరించుకుంటూ కవిసమ్మే ళనం, గద్వాల సోమన్న రచించిన "మిఠాయి పొట్లం" పుస్తక ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో పాత్రికేయులు స్వప్న, ప్రముఖ కవయిత్రి మంగిపూడి రాధిక, కిన్నెర సంస్థ ప్రతినిధి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వి.డి.రాజగోపాల్ , ఎం సిద్ధారెడ్డి, ఎ.ఎల్.కృష్ణారెడ్డి డాక్ట ర్ ఎన్ వెంకట


కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి వాసు రావు, భుగర్భగనుల శాఖ పూర్వ డైరెక్టర్ డాక్టర్ వి.డి.రాజగోపాల్ తదితరులు

రమణ, పి. బయ్యపు రెడ్డి, ఎ.వి. సుబ్రహ్మణ్యం, విజయరామరాజు, డాక్టర్ ఉషారాణి, ఎన్ విజయలక్ష్మి మ్మ కార్యక్రమం నిర్వహణకు తోడ్పాటు అందించారు. రవీంద్ర బాబు అరవా నిర్వహణలో కవిస మ్మేళనం జరగ్గా, స్వర సమ్రాట్ డా.శరత్‌చంద్ర బృందంవారి సంగీతకార్యక్రమం అద్భుతంగా సాగింది.

# కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడి ఎన్నికపై కసరత్తు




**హైదరాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త:**

సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో ఏఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం జరిగిం ది. సోమవారం అంబర్‌పేటలో జరిగిన ఈ సమావేశంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎన్నికపై కసరత్తు జరిగింది. జిల్లా అధ్యక్షుడు సి.రోహిన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐసీసీ పరిశీలకుడు, పార్లమెంటు సభ్యుడు శక్తి సింగ్ గోహిల్, పిసిసి పరిశీలకు డు, పార్లమెంటు సభ్యుడు మల్లు రవి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ పరిశీలకుడు సంగమేశ్వర్, సీతారా ములు, పిసిసి కోఆర్డినేటర్ చంద్రశేఖర్, మాజీ ఎంపి వి.హనుమంతరావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ అలంఖాన్, పార్టీ సీనియర్ నాయకులు ఆర్. లక్ష్మణ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు పి.నారాయణస్వామి, పులి జగన్, దిడ్డి రాంబాబు, పిసిసి మాజీ కార్యదర్శి లక్ పతి యాదగిరిగౌడ్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, సత్యంగౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మోత రోహిత్, పి.రామ్మో హన్‌రావు, జె.సత్తిబాబు గౌడ్, గడ్డం శ్రీధర్‌గౌడ్ ,కుంకుమ రాజేశ్వర్ రావు, హారీతిలక్ సింగ్ ,కోటం అనిల్‌కుమార్ ,షేక్ జామీర్, ఎండీ ఫరీద్ ,తొలుపునూరి కృష్ణా గౌడ్ , పాల్గొన్నారు.

# సవాళ్లు .. ప్రతిసవాళ్లు

(మొదటి పేజీ తరువాయి)

పెద్దగా చేసింది ఏమిలేదని లక్ష్మయ్యతో పాటు మాజీ సర్పంచ్ సురేష్, బీఆర్‌ఎస్ నాయకులు రెడ్డిగల్ల రత్నంలు విమర్శించారు. అందెల శ్రీరాములుతో పాటు స్థానిక బిజెపి నాయకులు కొంతమంది సబితాఇద్రారెడ్డిపై, బీఆర్‌ఎస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తే ప్రజా క్షేత్రంలోనే గుణపాఠం చెబుతామని తెలిపారు. ఈ సమావేశం జరిగిన మరో రెండు రోజులకే బడంగ్ పేట కార్పొరేషన్ పరిధిలోని బిజెపి నాయకులు, జగిరి శెట్టి సైదులు, శ్రీనివాస్ తదితర విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ నాయకుల అక్రమాలు, కబ్జాలపై బాహాటంగా పలు విమర్శలు గుప్పించారు. బడంగ్ పేట కార్పొరేషన్ పరిధిలో, మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రభుత్వ స్థలాలను, పార్కులను ఎక్కడపడితే అక్కడ కబ్జాలు చేసి బారీగా అక్రమాలకు పాల్పడ్డారని, ఈ అక్రమాలు జరిపిన బీఆర్‌ఎస్ నాయకులను స్థానిక శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి వెనుకేసుకురావడం పట్ల బీజేపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నాయకుల అక్రమ కబ్జాలు, భూ దందాలపైన సబితాఇంద్రారెడ్డి పత్రిక ముఖంగా స్థానిక నియోజకవర్గంలోని ప్రజలకు సమాదానం చెప్పాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు ఆక్రమాలు చేశారా లేదా అనే దానిపై సబితాఇంద్రారెడ్డి వివరణ ఇవ్వాలన్నారు. ఇక సుల్తాన్ పూర్ లో ఒక వర్గానికి చెందిన వారు హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరిస్తున్నారని సుల్తాన్ పూర్ సంఘటన పై కూడా సబితాఇంద్రారెడ్డి స్పష్టత ఇవ్వాలన్నారు. ఎల్ఆర్ఎస్ తదితర పథకాల క్రింద వచ్చిన కోట్లాదిరూపాయలను సబితాఇంద్రారెడ్డి అత్యధిక నిధులను జల్ పల్లి మున్సిపాలిటీకి కేటాయిస్తూ ఇతర మున్సిపాలిటీల పట్ల వివక్షత చూపుతుందని వారు ఆరోపించారు. ఇక మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు గాని ఎవరు అక్రమాలకు పాల్పడ్డారో.. భూ దందాలు, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారన్న సంఘటనపై ప్రజలు గమనిస్తున్నరని వారు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ అక్రమాల కోసమే హైడ్రా... రాష్ట్రంలో, జిల్లాలో బీఆర్‌ఎస్ చేసిన కబ్జాలు, అక్రమ దందాలను అరికట్టడానికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాను తీసుకువచ్చిందన్న విషయాన్ని బీఆర్‌ఎస్ నాయకులు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లపై కూడా బడంగ్ పేట బీజేపీ నాయకులు విమర్శలు గుప్పించారు. కానీ కాంగ్రెస్ నాయకులు స్పందించకుండా చూసిచూడన్నట్లు వదిలేశారు. బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు మాత్రం సబితాఇంద్రారెడ్డా, అందెల శ్రీరాములా ఈ రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడంతో నియోజకవర్గంలో రాజకీయాలు వాడివేడిగా కొనసాగుతున్నాయి.

# ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం కలిగించాలి

## - మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి
## -జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి అందిన దరఖాస్తులు 81

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 13, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ 81ధరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగ కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో ధరఖాస్తులు ఇస్తారని వాటిని సంబంధిత అదికారులు పరిశీలించి పరిష్కరించటానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ధరఖాస్తుదారులను సమస్యల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రజావాణిపై నమ్మకం కల్గించే విధంగ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందిన ధరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.


ప్రజావాణిలో ధరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి, పాల్గొన్న అదనపు కలెక్టర్లు, అధికారుల దృశ్యం

# రైతులందరికి ఎరువులు కొరత లేకుండా చూడాలి

## -ప్రజావాణి వినతులు వినవలె..
## - దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
## - జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (48) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-15, ఇతర శాఖలు - 33, మొత్తం 48 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత లేకుండా రైతులందరికి ఎరువులు అందేలా చూడాలని, పత్తి కొనుగోలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో సరిపడా గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్టేజ్ వారీగా పేమెంట్ అయ్యేలా చూడాలని, స్థానిక ఎన్నికల కోడ్ కు ముందు వచ్చిన లిస్ట్ ప్రకారం ఇండ్ల గ్రౌండింగ్ చేయాలని పిడి హౌసింగ్ అధికారికి సూచించారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో పరిశుద్దం పై శ్రద్ద పెట్టాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను ముందు ఉంచేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. ప్రతి వారం సంబంధిత అధికారులతో ప్రభుత్వ పథకాల అమలు పై, చేపట్టిన చర్యల పై కింది స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లేదా టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచాలని తెలిపారు. నెలకు ఒకసారి ఫిజికల్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో పల్స్ పోలియో చుక్కలను ఏ ఒక్కరినీ వదలకుండా ఇంటింటికి వెళ్ళి వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకుల నిరసన


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్,పలువురు నాయకుల దృశ్యం


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకుల నిరసన ముట్టడి కార్యక్రమాన్ని గేట్ వద్ద అడ్డుకుంటున్న పోలీసుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 13, ప్రభాతవార్త ;** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకుల నిరసన కార్యక్రమం జరిగింది. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకుల నిరసన కార్యక్రమం ఉన్నట్లు సమాచారం అందటంతో ముందస్తుగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అయితే కలెక్టరేట్ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకులు నిరసన కార్యక్రమంలో భాగంగ ముట్టడికి దిగటం తో పోలీసుల,ఎంఆర్‌పిఎస్ నాయకుల మధ్య తోపులాట, వాగ్వివాదం జరిగింది. ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి చేసిన న్యాయవాది (వ్యక్తి)పై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవటాన్ని నిరసిస్తూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిక పిలుపు నివ్వటంతో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తరువాత కలెక్టరేట్ లోపలికి వెళ్లి నిరసన తెలిపి వినతిపత్రాన్ని అందజేశారు. దీనిలో ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్వై అశోక్, పలువురు జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు. ఆ తరువాత జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని ఎంఆర్‌పిఎస్ నాయకులు అందజేశారు.

# గండిపేట మండలంలో బిఆర్ఎస్‌కు తిరుగులేదు

## : మాజీ మంత్రి సబితారెడ్డి

**నార్సింగి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** గండిపేట మండ లంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదని, ఎన్నికలు ఎప్పు డు వచ్చినా బిఆర్ఎస్ భారీ మెజారిటీని సాధిస్తుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నార్సింగి మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వంలో వంద మందికి పైగా ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి సబితారెడ్డి, కార్తిక్‌రెడ్డిలు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పలాలు ప్రతీ ఇంటికి చేరా యని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అల విగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని ప్రజలందరూ తెలుసుకున్నారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. నిరంకుశ, నియంతృత్వ, మోసపూరిత, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పాలకులకు పతనం ప్రారంభమైందన్నారు.


ఎంఐఎం నుంచి బిఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పిన మాజీ మంత్రి సబితారెడ్డి దృశ్యం.

# 17 నుండి 19 వరకు టిటిడి దేవాలయంలో పవిత్రోత్సవాలు

**జూబ్లీహిల్స్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం లో అక్టోబరు 17 నుండి 19 వరకుపవిత్రోత్స వాలను నిర్వ హిం చనున్నారు. అక్టోబరు 16న ఆలయంలో అంకురార్పణ చేస్తారు. యాత్రికుల వల్ల, సిబ్బంది వల్ల తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానియకుండా నివారించేందుకు ఈ పవిత్రోత్స వాలను నిర్వహించడం ఆనవా యితీ అని ఆలయ వర్గాలు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపాయి.

ఉత్స వాల్లో మొదటవి రోజున పవిత్ర ప్రతిష్ట, 18న పవిత్ర సమర్పణ, పవిత్ర హోమాలు, 19న మహాపూర్ణాహుతి, పవిత్ర విసర్జన జరుగుతుంద న్నారు. ఉత్స వాల నేపథ్యంలో ప్రతి రోజు ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఉత్స వాలకు తిరుమంజనం నిర్వహిస్తామన్నారు.

# త్వరలో లక్ష మందితో క్షత్రియ రాజ్‌పుత్‌ల బహిరంగ సభ

## - ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

**హైదరాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త:**

లక్షమందితో త్వరలో క్షత్రియ రాజ్‌పుత్‌లతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్టు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట లోని మహారాణ ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో రాజ్‌పుత్ క్షత్రియ సమాజ్ దసరా సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ క్షత్రియుల సమస్యల పరిష్కారం కోసం రాజధానిలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. అంతేగాకుండా రాష్ట్ర ప్రభుత్వం క్షత్రియ సమాజం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. సమా జంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి అందరూ సంఘటిత సహకారం అందించాలని కోరారు. మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని కనుగుణంగా క్షత్రియ సమాజంలోని యువతి, యువకులు ఆయా రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం 10వ తరగతి, ఇంటర్, బీటెక్ తదితర విద్యలో రాణించిన ప్రతిభావంతుల విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో క్షత్రియ రాజ్‌పుత్ సభా అధ్యక్షుడు ఠాకూర్ జైవీర్ సింగ్, ఉపాధ్యక్షులు మహేందర్ ప్రతాప్‌సింగ్, సెక్రటరీ ఠాకూర్ అరుణ్‌సింగ్, జనరల్ సెక్రటరీలు ఠాకూర్ సంతోష్‌సింగ్, ఠాకూర్ భవానీసింగ్, మురళి మోహన్‌సింగ్, ఆర్గనైజర్ సెక్రటరీలు ఠాకూర్ సునితాదేవి, ఠాకూర్ సుధీర్‌సింగ్, గణేష్ ప్రసాద్‌సింగ్, ఠాకూర్ నర్సింగ్ భాన్‌సింగ్, ట్రెజరర్ ఠాకూర్ నరేందర్‌సింగ్, అడ్వకేట్ ఠాకూర్ జస్వంత్‌సింగ్ అడ్వకేట్ ఠాకూర్ శివ్ చరణ్‌సింగ్, ట్రెజరర్ ఠాకూర్ నరేందర్‌సింగ్, ఎల్ రాంప్రతాప్‌సింగ్, ఠాకూర్ ప్రేమ్‌సిం గ్, పుష్పరాజ్ సింగ్ బయ్యాస్, అడ్వకేట్ ఠాకూర్ జస్వంత్‌సింగ్, ఠాకూర్ మనోహర్‌సింగ్, ఠాకూర్ భరత్‌సింగ్, సీజే సంపత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.


అంబర్‌పేట మహారాణ ప్రతాప్ ఫంక్షన్‌హాల్‌లో రాజ్‌పుత్ క్షత్రియ సమాజ్ దసరా సమ్మేళనంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ తదితరులు




వికలాంగుడిని అప్పగిస్తున్న దృశ్యం

## మానసిక వికలాంగుడిని కుటుంబ సభ్యులకు అప్పగింత

**మంచాల మండలం సెప్టెంబరు13 ప్రభాతవార్త :** జర్నలిస్టుల చొరవతో 24 గంటలలో మానసిక వికలాంగుడు పూసల నరేందర్ కుటుంబానికి చేరుకున్నాడు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం వార్త విలేఖరి మ్యాడం గోవర్ధన్ , హనుమంతు సుదర్శన్‌ల చొరవతో పూసల నరేందర్‌కి విముక్తి కలిగింది. సంవత్సరకాలం నుండి మతిస్థిమితం కోల్పోయి ఆశ్రమంలో ఉంటున్న వ్యక్తిని పోలీసుల ఆధ్వర్యంలో మానవ సేవ ఆశ్రమం వారు కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. జగిత్యాల జిల్లా జగ్గసాగర్ నుండి పని కోసం వచ్చిన పూసల నరేందర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి మతిస్థిమితం కోల్పోయి మంచాల మండలం ఆగపల్లి గ్రామంలోని ఒక అనాధాశ్రమంలో ఉంటున్నాడు. ఈ విషయంపై కుటుంబ సభ్యులు బోడుప్పల్ పోలీస్ స్టేషన్‌లో 24 జనవరి 2025న ఫిర్యాదు కూడా చేశారు. ఆదివారం రోజు ఆశ్రమాన్ని సందర్శించడానికి వచ్చిన విలేకరులు ఆశ్రమంలో ఉన్న నరేందర్‌ను ఎక్కడి నుంచి వచ్చావని ప్రశ్నించగా అతడు చెప్పిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లాలోని జగ్గసాగర్ ప్రాంతంవారికి, గ్రామ పెద్దలకు చరవాణి ద్వారా సమాచారం అందించడంతో సోమవారం ఉదయం నరేందర్ భార్య శ్రీలత, బావమరిది అనిల్ కుమార్‌లు వచ్చి నరేందర్‌ను స్వగ్రామానికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యుల సంతోషానికి అవధులు లేవని ఆనందభాష్పాలతో తెలిపారు.

# రైతులకు 50 శాతం సబ్సిడీపై
## 224 యంత్ర పరికరాలు మంజూరు

**మంచాల మండలం సెప్టెంబరు13 ప్రభాతవార్త :** మంచాల మండలం రైతులకు 50 శాతం సబ్సిడీపై 224 యంత్ర పరికరాలు మంజూరయ్యాయి ఈ పరికరాలను కులాల ప్రకారం నిర్దేశించిన విధంగా పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ సోమవారం ఓ ప్రకటనలు తెలిపారు. పూర్తి వివరాలకు స్థానిక క్లస్టర్ ఏఈఓలను తగు పత్రాలతో సంప్రదించాలని కోరారు. ఈ పరికరాలను వ్యవసాయ యంత్రీకరణపై ఉపకమిషన్ (ఎస్.ఎం.ఎ.ఎం)ద్వారా మంజూరయ్యాయి. భారతదేశంలోని రైతులను శక్తివంతం చేయడానికి వ్యవసాయం,రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వ్యవసాయ యంత్రీకరణపై ఉపకమిషన్ 2021లో ప్రారంభించింది. వ్యవసాయ ఉత్పాదక, ఉత్పత్తి పెంచడానికి నూతన సాంకేతికతతో సహా తగిన వ్యవసాయ యంత్రాలు,పరికరాలు వాడకాన్ని ప్రోత్సహించడానికి యంత్రీకరణపై ఉపకమిషన్ ప్రవేశపెట్టారని అధికారులు తెలిపారు. చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాలు సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడమే ఈ పథకం (ఎస్.ఎం.ఎ.ఎం) సబ్సిడీ ప్రధాన లక్ష్యమని మండల వ్యవసాయఅధికారి వెంకటేష్ తెలిపారు. ఇది కేంద్రరంగా పథకం అని ,ఈ పథకం దేశంలోని 30 రాష్ట్రాల్లో అమల్లో ఉందని అన్నారు. ఈ పథకాన్ని వ్యవసాయ యంత్రాల శిక్షణ పరీక్షా సంస్థ (ఎఫ్.ఎం.టి.టి.ఐ), భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐ.సి.ఎ.ఆర్) సంస్థలు కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె)లు, రైతు ఉత్పత్తి, (ఎఫ్.పి.ఓ) రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ (ఎస్.ఏ.యు)లు అమలు చేస్తాయి. ఈ పథకంలో డ్రోన్ యంత్రాన్ని ఎంచుకుంటే 100 అంటే గరిష్టంగా 10 లక్షల వరకు సబ్సిడీ ఇస్తుందని అధికారులు వెల్లడించారు.



రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న జంగయ్య

## రిజర్వేషన్లు కల్పించేంతవరకు పోరాటం ఆగదు
### బిసి నాయకుల స్పష్టీకరణ

**షాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** జనాభా ప్రాతిపదికన బిసిలకు రిజర్వేషన్ కల్పించేంతవరకు పోరాటమాగేది లేదని బీసీ నాయకులు అన్నారు. బిసిల రిజర్వేషన్ కొరకు షాబాద్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమ వారంతో రెండో రోజు చేరుకున్నాయి. రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నాయ కులకు నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, కాంగ్రెస్ నాయకులు చేవెళ్ల స్వామి, సిపిఎం నాయకులు అల్లి దేవేందర్ తదితరులు మాట్లాడుతూ.. బిసిలు జనాభాలో అత్యధికంగా ఉండి తమ హక్కులు సాధించుకోలేకపోతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కారణంగానే తీరని అన్యాయం జరుగుతుందని వారన్నారు. తమ న్యాయమైన హక్కులను సాధించేంతవరకు పోరాటం ఆపమని తెలిపారు. ఈ బిసి రిజర్వేషన్ సాధన సమితి సభ్యులు జడల రాజేందర్, రాపోల్ నర్సింలు, తమ్మలి రవీందర్, మానయ్యా, రాము, వెంకటేష్ గౌడ్, రాములు, మల్లయ్య, రమేష్, దర్శన్, శేఖర్, కృష్ణ, రఘువరన్, నారాయణ, నక్కల జంగయ్య, రఘురాం, నారాయణ, మధు, రాములు, జంగయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఇప్పించాలి
### రేగడి దోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి



మాట్లాడుతున్న రేగడి దోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి

**షాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** గాలికుంటు నివారణ టీకాలను పశువులకు తప్పనిసరిగా ఇప్పించాలని రేగడి దోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన షాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. రేపటి నుంచి వచ్చే నెల 15 తేదీ వరకు పశువులకు గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాల ఉచిత ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఈ ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకొని పశువులను రోగాల బారి నుండి కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భర్తను హత్య చేసిన భార్యకు రిమాండ్

**కేశంపేట అక్టోబర్ 13 ప్రభాతవార్త :** సిమెంట్ ఇటుకతో భర్తను కొట్టి చంపిన ఘటనలో నిందితురాలైన మృతుడి భార్య మాధవిని పోలీసులు ఆదివారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. కుమార్‌ను హత్య చేసింది భార్య మాధవేనని నిర్ధారణ కావడంతో సోమవారం ఆమెను రిమాండ్‌కు తరలించినట్లు సిఐ నరహరి తెలిపారు.



పోలిసుల అదుపులో భార్య మాధవి

# వైభవంగా శ్రీ తిరుమలనాథ స్వామి రథోత్సవం

- అన్నపూర్ణ సత్రం నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తా
- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హామీ

**పూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ తిరుమలనాథస్వామివారి ఉత్సవ (జాతర) కార్యక్రమాల్లో భాగంగా మూడవరోజు సోమవారం శ్రీ తిరుమలనాథ రథోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఆలయ పీఠాధిపతులు వెంకటదాసులవారి అధ్వర్యంలో జరిగిన శ్రీ స్వామివారి రథాన్ని లాగేందుకు వివిధ గ్రామాలనుండి వచ్చిన భక్తులు పోటీపడ్డారు.ఈ సందర్భంగా తెల్లవారు జామున 5 గంటలకు ఆలయంనుండి ప్రారంభమైన స్వామివారి రథోత్సవం గ్రామంలో వీధివీధిన కలియ తిరుగుతూ మందగడ్డ వరకువెళ్లి 12 గంటల ప్రాంతంలో తిరిగి ఆలయానికి చేరుకుంది.ఈ సందర్భంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అడుగడుగున దండకాలు వేస్తూ,గుమ్మడికాయ,కొబ్బరికాయలు కొడుతూ, భజనలు,కోలాటాలు వేస్తూ స్వాగతం పలికారు.పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీధర్‌గుప్తా, రాష్ట్రరెడ్డిసంఘం అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వరరెడ్డి,కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులురఘునాథరెడ్డి,శ్రీనివాస్‌గుప్తా,సురేందర్,కండ్లపల్లి శ్రీనివాస్ ,పెంటయ్య,కంకల్ వీరేష్,సుభాష్,తదితరులతో కలిసి శ్రీస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవచింతనకు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు.గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో అన్నపూర్ణ సత్రం నిర్మించేందుకు తన నిధులనుండి రూ.20లక్షలు మంజూరి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు

.భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.దీంతో పెద్దఉమ్మెంతాల్ గ్రామంఅంతా తిరుమలనాథ స్వామివారి నామస్మరణతో మార్మోగింది.ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్య క్రమాలు చేపట్టారు.మంగళవారం స్వామివారి ఏకాంతసేవా, మానసపూజా కార్యక్రమాలతో ముగుస్తుందని నిర్వాహకులు తెలియజేశారు.



పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో తిరుమలనాథ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి తదితరులు



శ్రీతిరుమలనాథ స్వామివారి సన్నిధిలో భజనలు చేస్తున్న భక్తులు

## శ్రీసత్యసాయి మందిరానికి చించోడ్ దొరసాని రూ.లక్ష విరాళం

**షాద్‌నగర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఫరూక్‌నగర్ మండలం చించోడ్ గ్రామానికి చెందిన శ్రీమతి దేశముఖ్ అరుంధతి దొరసాని గారు ఇటీవల మందిర పునరుద్ధరణ పనుల కోసం ఒక లక్ష ఒక రూపాయల విరాళాన్ని అందజేశారు.వచ్చే నెల నవంబర్ 23న శ్రీ సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకొని, షాద్‌నగర్ శ్రీ సత్యసాయి మందిరంలో కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. భక్తి భావంతో అన్నదానం, రక్తదాన శిబిరాలు, భజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా భజన కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితురాలిగా విచ్చేసిన అరుంధతి దొరసాని గారు భక్తులతో కలసి భజనలో పాల్గొని, భక్తిలో తేలిపోయారు. అనంతరం, సత్యసాయి భక్తులు చేస్తున్న సేవా కార్యక్రమాలను హృదయపూర్వకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూశ్రీ సత్యసాయి బాబా గారితో మా కుటుంబానికి దశాబ్దాలనాటి ఆధ్యాత్మిక అనుబంధం ఉంది. బాబా స్వయంగా చించోడ్ గ్రామానికి వచ్చి మా ఇంటిని సందర్శించిన సందర్భం నేటికీ మాకు పవిత్రమైన స్మృతి. ఆయన ఆశీర్వాదంతోనే మా కుటుంబం నేడు ఈ స్థితికి వచ్చింది. భక్తి భావంతో సాగించే సేవలో భాగస్వామ్యమవ్వడం నాకు గర్వకారణమన్నారు. తదుపరి ఆమె మందిర పునరుద్ధరణ కార్యక్రమానికి ఒక లక్ష రూపాయల నగదు విరాళాన్ని కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి గారికి స్వయంగా అందజేశారు. మందిర నిర్వాహకులు మరియు భక్తులు ఆమె సేవా మనసుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు, స్థానిక భక్తులు, పాల్గొన్నారు.



సత్యసాయి మందిరానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

## కొడంగల్‌లో అపూర్వ కలయిక
### మధుర జ్ఞాపకాలతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కొడంగల్,అక్టోబర్ 13ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని శ్రీబాలాజీ కేజీ ఉన్నత పాఠశాల పదో తరగతి తొలి బ్యాచ్ (1995,1996)విద్యార్థులు మూడు దశాబ్దాల తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం పట్టణంలోని శ్రీమంజునాథ ఫంక్షన్ హాల్‌లో వైభవంగా జరిగింది.తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు.సుమారు ఐదు గంటల పాటు చిన్ననాటి మధుర జ్ఞాపకాల జడివానలో తడిసి ముద్దయ్యారు.అరెయ్,ఒరేయే అంటూ మూడు దశాబ్దాల క్రితం నాటి విద్యార్థులుగా మారి ఆడుతూ పాడుతూ నవ్వుతూ అనందపరవశులయ్యారు.విద్యార్థులలో చాలామంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు,జర్నలిస్టులు,ఉపాధ్యాయులు,బిజినెస్ మెన్లు,అన్నదాతలుగా జీవితాలలో స్థిరపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయురాలు అనసూయ, ఉపాధ్యాయులు పద్మ,శరత్కళ,నారాయణలతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

# రామాలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం




విరాళం అందజేస్తున్న శ్రీరంగవరం గ్రామ యువకులు

**మేడ్చల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని శ్రీరంగవరం గ్రామ యువకులు భక్తి భావంతో ఉదాత్తమైన సేవా కార్యక్రమానికి ముందుకొచ్చారు. గ్రామంలోని ప్రసిద్ధ రామాలయం వద్ద నవగ్రహాల ఏర్పాటు కోసం శ్రీ రామ తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు గ్రామ యువకులు రూ.1,01,116 ల విరాళం అందజేశారు.ఈ భక్తి సేవ కార్యక్రమంలో విజయ్ కుమార్ చిన్న, కొర్వి శ్రీకాంత్, తలారి శ్రీనివాస్, పల్నాటి నవీన్, అన్నపురాజు వెంకట్ అనే యువకులు తమ సొంత ఖర్చుతో, మనస్పూర్తిగా ఈ విరాళం ఇచ్చి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేటి యువత భక్తి మార్గంలో ముందుకు వచ్చి దేవాలయాల అభివృద్ధికి చేయూతనివ్వడం చాలా ఆనందదాయకమన్నారు.

రామాలయ నిర్మాణం, నవగ్రహాల ఏర్పాటు వంటి పవిత్ర కార్యక్రమాలు భక్తి, సాంప్రదాయాలకు దోహదపడతాయని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనడం సమాజానికి స్ఫూర్తిదాయకం అని అభినందించారు.అదే విధంగా, గ్రామ ప్రజలు కూడా యువత ఈ విధంగా దేవాలయ అభివృద్ధి కోసం ముందుకు రావడం పట్ల ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌లు పోచయ్య, సురేందర్, నాయకులు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో తాగునీటి సమస్యలను పరిష్కరించాలి
### కలెక్టర్ మను చౌదరికి బిజెపి నాయకుల వినతి



కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి సమస్యలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, భగీరథ పథకం ద్వారా నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలంటూ బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్ మను చౌదరికు వినతిపత్రం సమర్పించారు. సోమవారం ఉదయం మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో నాయకుల బృందం కలెక్టర్ కార్యాలయానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మున్సిపాలిటీ పరిధిలోని అనేక కాలనీలు, బస్తీలకు త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు వివరించారు. గతంలో భగీరథ పథకం ద్వారా మేడ్చల్ మున్సిపాలిటీకి ప్రతి రెండు రోజులకు ఒకసారి త్రాగునీటి సరఫరా జరిగేదని, అయితే ఇటీవల కాలంలో ఆ సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మూడు నుండి నాలుగు వారాలుగా నీటి బొట్టూ అందలేదని, ప్రజలు బోర్లు, ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తుందని చెప్పారు. ఈ పరిస్థితి కొనసాగితే వేసవి ప్రారంభానికి ముందే తీవ్రమైన నీటి సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.నాయకులు కలెక్టర్‌కు కోరుతూ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని, పంపింగ్ స్టేషన్లలోని సాంకేతిక లోపాలను సరిచేయాలని, లీకేజీ ఉన్న పైపులైన్‌లను మారుస్తూ అన్ని కాలనీలు, బస్తీలకు సమానంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక, తాత్కాలికంగా మున్సిపల్ ట్యాంకర్లను ప్రజల అవసరాల కోసం వినియోగంలో ఉంచాలని కూడా వారు సూచించారు.జిల్లా కలెక్టర్ బీజేపీ నాయకుల వినతిని శ్రద్ధగా విని, త్రాగునీటి సమస్యపై తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖ అధికారులను ఆదేశించి మేడ్చల్ మున్సిపాలిటీలో భగీరథ నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు ప్రారంభిస్తానని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగం అర్జున్, రాష్ట్ర నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, లవంగ శ్రీకాంత్, మున్సిపల్ కార్యదర్శి సురేందర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు అనిత, నాయకులు బొజ్జ వంశీధర్ రెడ్డి, నర్సింగ్ రావు, ఈశ్వర్ కూర్మ, గొప్ప నాగరాజు, గౌలికర్ మహేష్, వెంకటేష్, జాకట బాబురాజు, శ్రీపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.తరువాత మీడియాతో మాట్లాడిన జెల్లీ శైలజ హరినాథ్ గారు మాట్లాడుతూ మేడ్చల్ ప్రజలు ప్రస్తుతం త్రాగునీటి కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, భగీరథ నీటి సరఫరా వెంటనే పునరుద్ధ రించకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని, మున్సిపాలిటీ పరిధిలో నీటి సరఫరా సవ్యంగా జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## అభినయంతో అలరించిన చిన్నారి హితిక

**షాద్‌నగర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** అద్భుతమైన ఆహాభావాలతో, అభినయంతో అలరించిన చిన్నారి నృత్యం వీక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. దేవీ నవరాత్రుల సందర్భంగా మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సంగీత నృత్య నిరాజనం, హైదరాబాద్ నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన 8 వ తరగతి విద్యార్థిని హితిక బ్రహ్మాంజలి అనే గానం పై ప్రదర్శించిన కూచిపూడి నృత్యం పాటు ప్రదర్శించిన హావ భావాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది చిన్నారి హితిక ఇప్పటికే ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి పలువురి మన్ననలు పొందింది, ప్రభోదయడాన్స్, మ్యూజిక్ అకాడమి చెందిన గురువు రంజు ప్రవీణ వద్ద శిక్షణ తీసుకుంటుంది హితక, రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది కళాకారులూ ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అభిమానులను ఎంతగానో అలరించాలి. చిన్నతనం నుంచి నృత్య కలపై ఆసక్తి కలపరుస్తూ ఉన్న చిన్నారులను అభినందిస్తూ ప్రముఖ నాట్య గురువు సజని వల్లభనేని చేతుల మీదుగా మెమొంటోలు, ప్రశంసా పత్రం అందుకుంది చిన్నారి హితిక.




నృత్యం చేస్తున్న చిన్నారి హితిక

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా లక్ష్మీ ప్రసన్న



ఉపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్నని సన్మానిస్తున్న దృశ్యం

**మంచాల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మంచాల మండలం స్థాయిలో కస్తూరిబా గాంధీ పాఠశాల నుంచి సోమవారం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఆంగోత్ తండ నివాసి లక్ష్మీ ప్రసన్న అవార్డు పొందారు.గిరిజన,బడుగు బలహీన వర్గాల పిల్లలకు పాఠాలు చెప్పడం అంటే పేద ప్రజలకు సేవ చేసినట్టే అని భావిస్తున్నానని తెలిపారు.ఈ అవార్డు పొందడం గొప్పగా, భాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.పేద పిల్లకు సహాయం చేసేందుకు ఎల్లపుడు ముందుంటానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాందాస్, తాసిల్దార్ వెంకట ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలి
### - కొత్తూరు ప్రజల విజ్ఞప్తి

**కొత్తూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** కొత్తూరు మున్సిపాలిటీలోని పాత జాతీయ రహదారి నుంచి పాత మున్సిపల్ కార్యాలయం (పాత గ్రామ పంచాయతీ కార్యాలయం) వైపు వెళ్లే రోడ్డులో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకుని నిర్మించిన అక్రమ కట్టడాలు, డబ్బాలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం మున్సిపల్ కమిషనర్ బాలాజీకి వినతిపత్రం అందజేశారు. పాత మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు స్వభావత ఇరుకుగా ఉండటంతో పాటు, రోడ్డుపై కూరగాయలు, చిరు వ్యాపారాలు సాగుతుండటంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని వారు తెలిపారు. రోడ్డు పక్కన ఉన్న అక్రమ నిర్మాణాలు, డబ్బాలను తొలగించి రోడ్డు విస్తరణ చేపడితే ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా, పాఠశాల గోడ పక్కనున్న ప్రదేశంలో చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై కొందరు వ్యక్తులు రోజువారీగా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బండి శ్రావణ్, కుమార్,మేకల నరసింహ యాదవ్,మాసుల సురేందర్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

# లైసెన్స్ లేకుండా దీపావళి బాణాసంచా అమ్మకాలు జరపకూడదు

**తాత్కాలిక లైసెన్స్ ఈ నెల 16లోపు ఆన్‌లైన్ దరఖాస్తుచేసుకోవాలి**

**ప్రభుత్వ నిబంధనలను పర్యావరణ ఆంక్షలను పాటించాలి**

**సర్కిల్‌ఇన్స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి**

**మొయినాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** దీపావళి పండుగ సందర్భంగా పటాకుల అమ్మకాలు జరిపే వ్యాపారులు తాత్కాలిక లైసెన్స్‌ను ఈ నెల అక్టోబర్ 16వ తేది లోపు ఆన్‌లైన్ ద్వార ధరఖాస్తు చేసుకోవాలని, గతంలో రెండు రోజుల ముందు పోలీస్టేషన్‌లో వచ్చి ధరఖాస్తుచేసుకోనేవారు, ఇప్పుడు మ్యాన్‌వల్‌గా అనుమతులు ఇచ్చేదిలేదని, ఆన్‌లైన్‌ద్వార మాత్రమే అనుమతులు పోందాలని మొయినాబాద్ సర్కిల్‌ఇన్స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి తెలిపారు, తాతాల్కలిక పటాకుల అమ్మకాల లైసెన్స్ సైబరాబాద్ పోలీస్‌కమిషనరేట్ పరిధిలో దీపావళి పండుగ 2025 సందర్భంగా, టపాకుల అమ్మకాల కోసం అనుమతులు కావాల్సినవారు ఆన్‌లైన్ ద్వార మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు, ముందస్తుగా పటాకుల దుఖానాలు ఏర్పాటుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు, మొయినాబాద్ ప్రాంతంలో పటాకుల అమ్మకాలకు అనుమతుల ప్రక్రియ కోనసాగుతుందని, తగిన అనుమతులు లేకుండా షాపులు ఏర్పాటుచేస్తే, రహస్య అమ్మకాలు జరిపినా, చట్టరీత్యానేరంగా పరిగణించబడుతుందన్నారు, పటాకుల అమ్మకానికి ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను పర్యావరణ పరిరక్షణ మార్గదర్శకాలను పాటించడం తప్పనిసరి అన్నారు, మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌ద్వారానే పూర్తి ప్రక్రియ ఉంటుందని, ధరఖాస్తు యొక్క లింక్ సివైబిఎంఎస్.తెలంగాణ.జివోవి.ఎన్ ద్వార లేదా మరిన్ని వివరాల కోసం మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించవచ్చని తెలిపారు.




## పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు : ఎమ్మెల్సీ దయాకర్

**శంకర్‌పల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** పార్టీ కోసం కష్టపడిన వాడికి పదవులు దక్కుతాయని ఏఐసిసి సభ్యులు, ఎంపీ రాబర్ట్ బ్రూస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుల ఎన్నిక సందర్భంగా అభిప్రాయ సేకరణలో కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని ఎందులో భాగంగానే ఆయా విభాగాల్లో నూతన నాయకత్వంతో బలపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు వినయ్ రెడ్డి, విజయ రెడ్డి, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్, మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కాంగ్రెస్ పార్టీ విభాగాల నాయకులు పాల్గొన్నారు.



అభిప్రాయ సేకరణలో పాల్గొన్న కమిటీ సభ్యులు

## మెడికల్, వెటర్నరీ సమ్మిళిత గురుకులాలను కొడంగల్‌లో నిర్మించాలి

### - కేడీపీ, జేఏసీ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ

**కొడంగల్, అక్టోబర్ 13ప్రభాతవార్త :** మెడికల్, వెటర్నరీ, సమ్మిళిత గురుకులాలను కొడంగల్ మండల పరిధిలోనే నిర్మించాలని కోరుతూ కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యచరణ కమిటీ(కేడీపీ, జేఏసీ) అద్వర్యంలో కొడంగల్ మండల కేంద్రంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. అందులో భాగంగా సోమవారం పట్టణంలోని వ్యాపారస్థులు, ఉద్యోగులు, యువజన సంఘాల సభ్యులతో సంతకాల సేకరణ, వారి యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. స్పందనగా ప్రతి వ్యాపారి, కుల, మత, వర్గ బేధం లేకుండా అందరూ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు కమిటీ కన్వీనర్ కొట్రికె లక్ష్మీనారాయణగుప్త, కోకన్వీనర్‌లు సురేష్‌కుమార్, ఎర్రన్‌పల్లి శ్రీనివాస్‌లు తెలిపారు. ప్రతి వ్యాపారి ముక్త కంఠంతో కొడంగల్‌కు వచ్చిన అభివృద్ధి కార్యక్రమాలను కొడంగల్ పరిధిలోనే నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమేస్‌బాబు, వెంకట్రామ్‌రెడ్డి, మాసాని వెంకటయ్య, పవన్‌కుమార్ లాహోటీ, ఫిరోజ్‌కాన్, మాఫీ వెంకటయ్య, ప్రవీణ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలకే పదవులు

### -ఏఐసీసీ పరిశీలకులు సూరజ్‌సింగ్ ఠాకూర్

**వికారాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు పదవులు లభిస్తాయని ఎఐసిసి వికారాబాద్ జిల్లా పరిశీలకుడు సూరజ్‌సింగ్ ఠాగూర్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అహ్మదాబాద్ లో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు దేశ వ్యాప్తంగా సంఘటన్ సృజన్ అభియాన్ పేరిట దేశ వ్యాప్తంగా కార్యకర్తలతో కలిసి వారి అభిప్రాయాల మేరకు డిసిసి అధ్యక్షుల పేర్ల ు సేకరించి కేంద్ర నాయకత్వానికి నివేదికను పంపిస్తామన్నారు. డిసిసి అధ్యక్షుల అభ్యర్థుల తోపాటు ఎంఎల్ఎ, ఎంపి స్థానాలకు పోటీ చేసే సమర్థ నాయకుల పేర్లను కూడా కేంద్ర నాయకత్వానికి నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. డిసిసి అధ్యక్ష స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో 19వ తేదీ వరకు ఉండి సామాన్య కార్యకర్తల నుంచి ముఖ్య నాయకులందరిని కలుస్తానని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పర్యటించి కార్యకర్తల ను కలిసి వారి అభిప్రాయాల ు తెలుసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అందరూ కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా అధ్యక్షుని నియామకం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎఐసిసి నుంచి జిల్లాకు వచ్చిన ప్రతినిధి బృందం వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాలలో పర్యటిస్తుందని డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎంఎల్ఎ రాంమోహన్ రెడ్డి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ టిపీసీసీ అబ్జర్వర్స్ బెల్లయ్య నాయక్, నీలిమ, వేణు గౌడ్, తాండూర్ శాసనసభ్యుడు మనోహర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి, వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి, నాయకులు చాపల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, శాకం రాములు, బంట్వారం మండల పార్టీ అధ్యక్షులు పోచారం వెంకటేశం, వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రాజశేకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకులు సూరజ్‌సింగ్ ఠాకూర్

## బండోనిగూడలో సి.సి. రోడ్ల పనులు ప్రారంభం

**నందిగామ, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** నందిగామ మండలం బండోని గూడ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో సుమారు రూ.25 లక్షలతో సి.సి. రహదారి నిర్మాణం పనులు ప్రారంభించారు. గ్రామస్తుల కోరిక మేరకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి, బండోని గూడలో అన్ని మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జట్ట శ్రీశైలం, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, ఉపాధ్యక్షుడు బక్కోళ్ల యాదయ్య, మాజీ వార్డ్ సభ్యులు పసుల పాండు, బి మల్లేష్, జాల గూడెం జనార్ధన్, బక్కోళ్ల మల్లేష్, బండ అంజయ్య పాల్గొన్నారు.



బండోనిగూడలో సిమెంట్ రోడ్లు ప్రారంభించిన పసుల బుచ్చయ్య

## ఓటు చోరీ సంతకాలు సేకరణ

**అల్వాల్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** ఓటు చోరీ సంతకాలు సేకరణపై సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. అల్వాల్‌లో జరిగి న సమావేశానికి మూడు డివిజన్లుకు చెందిన నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఎన్డీఏ ప్రభుత్వం ఓట్లు దొంగతనం చేయడం ద్వారా దేశంలో ఎలా గెలుస్తుందనే దానిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సర్కిల్ పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి తెలిపారు. బూతులు వారీగా ప్రతి ఇంటికి వెళ్ళాలని ఆయన కార్యక ర్తలను కోరారు. ఓటరు జాబితాలో ఫొటోలు, పేర్లును పరిశీలించాలని పేర్కొన్నారు. జాబితాను ఎన్నికల కమీష నర్ బహిరంగంగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంతకాలు సేకరణను పకడ్బందీంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్, వెంకటాపురం డివిజన్ల అధ్యక్షులు ఉదయ్ కుమార్, భాస్కర్ నేతలు సూర్యకిరణ్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ గౌడ్, వీనస్ మేరీ, బబిత, పద్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

### నవంబరు 7న డిమాండ్స్ డేగా రాష్ట్ర వ్యాప్త నిరసన ప్రదర్శనలు

**సైఫాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** వైద్య రంగంలోని వివిధ సమ స్యలు పరిష్కారం కోసం నవంబరు 7వ తేదీన 'డిమాండ్స్ డే'గా పాటిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వైద్యశాలల ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ మహాసభ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో కొనసాగిన మహాసభ యూనియన్‌కు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

## సిఎస్ఐఆర్ఐఐసిటిలో అంతర్జాతీయ సదస్సు

**తార్నాక, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** సిఎస్ఐఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) ఆధ్వర్యంలో ఫ్రంటియర్స్ ఇన్ సస్టైనబుల్ ఆర్గానిక్ సింథసిస్ అండ్ కెమికల్ బయాలజీ అనే పేరుతో అంతర్జాతీయ సదస్సు సోమవారం తార్నాక క్యాంపస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రము ఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు ఈ సదస్సులో పాల్గొని సస్టైనబుల్ కెమిస్ట్రీ, కెమికల్ బయాల జీ రంగాలలో తాజా అభివృద్ధులు, ఆవిష్కరణలపై చర్చిం చారు. సిఎస్ఐఆర్ ఉన్నతాధికారులు, ప్రఖ్యాత విద్యావే త్తల సమక్షంలో సదస్సును డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సదస్సు ప్రధాన అంశం సస్టైనబుల్ ఆర్గానిక్ సింథసిస్, కెమికల్ బయాల జీపై దృష్టి సారించింది. గ్రీన్ కెమిస్ట్రీ, కాటలిసిస్, అసి మెట్రిక్ సింథసిస్, నేచురల్ ప్రొడక్ట్ ఆధారిత పరివర్తనల వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతున్నాయి .ప్ర పంచ ప్రఖ్యాత ఆర్గానిక్ కెమిస్టు ప్రొ. ఫిల్ ఎస్. బారన్ తొలిసారిగా భారతదేశంలో తన శాస్త్రీయ ఉపన్యాసం ఇవ్వడం ఈ సదస్సు ముఖ్య ఆకర్షణగా నిలిచింది. జర్మనీ, అమెరికా, సింగపూర్, ఫ్రాన్స్‌ల నుంచి ప్రముఖ శాస్త్రవేత్త లు కూడా పాల్గొనడం వలన ఈ కార్యక్రమం అంతర్జా తీయ స్థాయి శాస్త్రీయ వేదికగా మారింది. సదస్సు కన్వీనర్ డాక్టర్ చి. రాజి రెడ్డి, సిఎస్ఐఆర్ఐఐసిటి చీఫ్ సైంటిస్ట్, పరిశ్రమల నుండి లభించిన సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సదస్సు విద్యా, పరిశ్రమ రంగాల నిపుణుల ను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సస్టైనబుల్ కెమిస్ట్రీలో ఆవిష్కరణలు, ఆలోచనల మార్పిడి, పర్యావరణానికి అనుకూలమైన ఔషధ, పదార్థ, రసాయన శాస్త్ర అభివృద్ధులకు దారితీసే లక్ష్యంతో నిర్వహించబడుతోందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్తలు

# రాజకీయ స్వార్థం కోసం క్రీడలను వాడుకోవద్దు

### -షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### -విజేతకు రూ .1 లక్ష రూపాయల నగదు
### - రన్నరప్ జట్టుకు రూ.50వేల నగదు పురస్కారం




**షాద్‌నగర్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజకవర్గంలో క్రీడాకారులు పార్టీలు, కులమతాలు, ఇతర వర్గాలు అనే ధ్యాస లేకుండా కేవలం ఒక జట్టు సభ్యులమే అని భావించి స్వేచ్ఛగా క్రీడలు ఆడుకోవాలని దీనికి క్రీడాకారులకు తన వంతు అన్ని సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. విజయదశమి వారోత్సవాలను పురస్కరించుకొని "ఎమ్మెల్యే శంకరన్న క్రికెట్ టోర్నమెంట్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు పెద్ద ఎత్తున నగదు పురస్కారంతోపాటు ట్రోఫీలను అందజేశారు. ముఖ్యంగా టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేకంగా నగదు బహుమతితో పాటు మెడల్స్ అందజేశారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఫరూక్ నగర్ ప్రాంతానికి చెందిన అడ్డు క్రికెట్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలవడంతో వారి జట్టు సభ్యులకు మెడల్స్ తో పాటు క్రికెట్ భారీ ట్రోఫీని అదేవిధంగా ఒక లక్ష రూపాయలు నగదును అందజేశారు. అదేవిధంగా రన్నర్ ఆఫ్ టీం కోసం 50 వేల నగదు మరో ట్రోఫీని మెడల్స్ ను క్రీడాకారులకు స్వయంగా అందజేశారు. స్పెక్ట్రా వెంచర్ అధినేత జగన్మోహన్ రెడ్డి సమర్పించిన ఈ క్రీడలకు ఆయన పేరిట ట్రోఫీలను నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..తన దృష్టిలో క్రీడలు ఎంతో గొప్ప వని అన్నారు. 64 కళలలో క్రీడలు కూడా ఒకటని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి తమ ప్రతిభను కనబరిచితే జాతీయస్థాయిలో వచ్చేందుకు పూర్తి సహకారం ఇక్కడ లభిస్తుందని అన్నారు. మూడు కోట్ల రూపాయలతో క్రీడలకు వనరులను నిర్మిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని ప్రపంచస్థాయిలో క్రీడలకు గుర్తింపు తెచ్చే విధంగా స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకే గుర్తింపు ఉంటుందని పైరవీలు చేసుకునే క్రీడాకారులకు గుర్తింపు ఉండదని అన్నారు. గత పాలకులు క్రీడలను విచ్చినం చేశారని విమర్శించారు. పార్టీలను విభజించి వర్గాలను విభేదించి క్రీడలు కొందరు స్వార్థంతో నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్నికల సీజన్లు వస్తే వాటిని అనుసరించి ఓట్ల కోసం గ్రామీణ క్రీడాకారులను చేరదీసి టోర్నమెంటులు పెట్టారని గుర్తు చేశారు. తనకు అలాంటివి నచ్చవని అన్నారు. నిస్వార్థంగా క్రీడలు నిర్వహించాలని కోట్ల స్వార్థం కోసం క్రీడలను వాడుకోవద్దని అన్నారు. తను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం క్రీడలకు పెద్ద ఎత్తున సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులను ప్రోత్సహించి వారికి మెడల్స్ అందజేశారు. నాది నేషనల్ ఫ్రంట్ టీం..నేను కూడా క్రికెట్ టీంను ఏర్పాటు చేస్తా నేషనల్ ఫ్రంట్ నా టీం నామకరణం అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యక్రమంలో నవ్వులు పూయించారు. క్రీడలపై తనకు ఎంతో ఆసక్తి ఉందని ఈ మధ్యకాలంలో హైదరాబాద్ క్రీడాకారుడు తిలక్ పాకిస్తాన్ పై ఆడిన తీరు చూసి ఆశ్చర్యం చెందానని అన్నారు. ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ చూస్తూ పడుకున్నాను అని, ఒక్కసారిగా అతడు బ్యాటింగ్ చూసి లేచి కూర్చున్నానని ఆట అలా ఆడాలంటూ అభినందించారు. ఫరూక్ నగర్ టీం సభ్యులను చూస్తుంటే తనకు ముచ్చట వేస్తుందని తాను కూడా ఒక టీం తయారుచేసుకొని మీతో క్రికెట్ ఆడదానని ఎమ్మెల్యే శంకర్ వారికి మాట ఇచ్చారు. తన టీం లో మీడియా మిత్రులు కూడా ఉంటారంటూ సభలో నవ్వులు పూజించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, అగ్గనూర్ బస్వం, పురుషోత్తం రెడ్డి, రవికుమార్, ఖాజు, లింగారెడ్డిగూడెం అశోక్, కంప్యూటర్ వరల్డ్ కృష్ణ, టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుబయటే పంచాయతీ సిబ్బంది విధులు

### భవన నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని గ్రామస్తుల డిమాండ్

**పెద్దేముల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం దుగ్గాపూర్ గ్రామంలో ఇంజినీరింగ్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం..అధికారుల అలసత్వం అక్కడి పంచాయతీ సిబ్బందికి శాపంగా మారుతోంది. సుమారు రెండున్నర సంవత్సరాల క్రితం దుగ్గాపూర్ పంచాయతీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ. 22 లక్షల నిధులను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. అప్పటి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారు తొమ్మిది నెలల క్రితం రూ. 7.70 లక్షల వరకు మొదటి బిల్లు కూడా విడుదల చేశారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించి పనులు వేగవంతం చేయలేదు. పనులు మొదలు పెట్టి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా నేటి వరకూ కొత్త భవనం పూర్తి కాలేదు. ఇప్పటి వరకూ అద్దె భవనంలో పంచాయతీ కార్యాలయం నడిచింది. ఇటీవల పది రోజుల క్రితం ఆ భవన యజమాని కార్యాలయాన్ని ఖాళీ చేయించటంతో గత్యంతరం లేక నిర్మాణ దశలో ఉన్న పంచాయతీ కొత్త భవనంలోకి కార్యాలయాన్ని తరలించారు.

ఆ భవనానికి విద్యుత్, తాగునీరు, మరుగు దొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా లేవు. కనీసం భవనానికి తలుపులు కూడా ఏర్పాటు కాలేదు. రికార్డులు భద్రపరుచుకోవటానికి బీరువాలు వంటి ఫర్నీచర్ లేదు. ఈ పరిస్థితుల్లో అక్కడ సిబ్బందికి విధులు నిర్వహించటం ఏ మాత్రమూ సాధ్యం కావటంలేదు. అయినా గత్యంతరం లేక టేబుల్ ఆరు బయట వేసుకుని విధులు కొనసాగిస్తున్నారు. ఇటీవల తరచు అకస్మాత్తుగా వర్షాలు కుండపోతగా పడుతుండటంతో రికార్డులు తడిసిముద్ద అవుతున్నాయి. ఇక భవనానికి తలుపులు లేకపోవడంతో ప్రభుత్వానికి.. ప్రజలకు సంబంధించిన విలువైన రికార్డుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది.



అసంపూర్తిగా ఉన్న పంచాయతీ కార్యాలయ భవనం

### మందుబాబులకు స్థావరం

నూతన భవనానికి తలుపులు లేకపోవడంతో భద్రత కొరవడింది. కార్యాలయంలోకి రాత్రి వేళల్లో మందుబాబులు ప్రవేశించి రచ్చరచ్చ చేస్తున్నారు. అంతేగాకుండా పందులకు, కుక్కలకు నిలయంగా మారిందని పంచాయతీ సిబ్బంది అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు పంచాయతీరాజ్‌శాఖ అధికారులకు వివరించినా భవన నిర్మాణ పనులు పూర్తి చేయించడంలో పట్టించుకోవడం లేదని స్థానిక నాయకులు, గ్రామస్థులు మండిపడుతున్నారు. కాంట్రాక్టర్లతో సంబందిత అధికారులు కుమ్ముక్కవడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపిస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్‌ను తొలగించి వేరొకరికి పనులు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు.

### కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇస్తాం : ఏఈ

**..పంచాయతీరాజ్ శాఖ ఏఈ వినోద్ వివరణ :** రెండున్నర ఏళ్ళు గడుస్తున్న భవన నిర్మాణం పూర్తి కావడంలేదని వివరణ కోరగా నాలుగైదు రోజుల్లో పనులు జరిగేలా చూస్తామని, లేదంటే సంబందిత కాంట్రాక్టరుకు నోటీసు జారీ చేస్తామని అన్నారు.

## ఇదేనా కాంగ్రెస్ సామాజిక న్యాయం?

### - మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య



ఉప్పరిపల్లిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 13, ప్రభాతవార్త**
మాలల రణభేరి సభను విజయవంతం చేయటానికి జిల్లాల్లో చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య పేర్కొన్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని ఉప్పరిపల్లిలో అంబేద్కర్ విగ్రహంకు ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దీనికి ముందుగా శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం నుంచి ఉప్పరిపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వరకు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో యువత బైక్‌ర్యాలీని నిర్వహించారు. ఆయనతో పాటు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు కూడ పాల్గొన్నారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత జనాభా ప్రకారం లెక్కలు లేకుండ ఎలాంటి డేటా తీసుకోకుండ సుప్రీంకోర్టు సూచనలను పాటించకుండ 2011జనాభా లెక్కలతో వర్గీకరణ చేసిందని, రోస్టర్ పాయింట్ల కేటాయింపులో మాలలకు తీవ్ర నష్టం జరిగేలా సబ్ కమిటీ సభ్యులు కుట్రపూరితంగ చేశారని, 5శాతం కేటాయించిన గ్రూపు 3లోని మాలలకు, 1శాతం ఉన్న గ్రూపులోని వారిక కంటే తక్కువ ఉద్యోగాలు వస్తున్నాయంటే 1శాతం కంటే తక్కువ రిజర్వేషన్‌ను మాలలకు కేటాయించారని ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మాలలకు చేసిన అన్యాయంపై ప్రశ్నించేందుకు నవంబరు 23న హైదరాబాద్‌లో జరిగే మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మంద రంజితకుమార్, మహిళా అధ్యక్షురాలు సరళ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మోహన్‌కృష్ణ, నాయకులు ఎం.లాలి, ప్రసాద్, లింగం, బాలేశ్, రాజు, బాల్‌రాం, నరసింహ, వెంకటేశ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ కాలనీలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు



కలకలం సృష్టించిన నాగుపాము

## అనుక్షణం భయం భయం

### నందిగామలో విష సర్పాల బెడద

**నందిగామ, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో సోమవారం మధ్యాహ్నం నాగుపాము కలకలం సృష్టించింది. ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో విషపురుగులు సంచరించడంతో కాలనీవాసులు భయంతో వణుకుతున్నారు. పంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది స్పందించి కాలనీలో పిచ్చి మొక్కలను, పెడతాలని తొలగించాలని కాలనీవాసులు మొరపెట్టుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చేయూత

**చిక్కడపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త:** మార్కండేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభు త్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడంతో పాటు రూపురేఖలు మార్చడం జరిగిందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆకినేపల్లి శ్రీదేవి, ఆకినేపల్లి కిషోర్ వివరించారు. పలు ప్రాంతాలలో పాఠశాలలను అభివృధి చేశామన్నారు. ఇందులో భాగంగా నగరంలోని మూసాపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పన్నెండు మరుగుదొడ్ల నిర్మాణం, నూతన మంచినీటి కనెక్షన్ ఏర్పాటు, గ్రంథాలయం పునరుద్ధరణ, విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణ వంటి పనులను చేపట్టడం జరిగిందన్నారు. నూతనంగా మౌళిక సదుపాయాలు పూర్తి చేయడం వల్ల మంచి విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యా యులు మంచి వాతావరణం తీర్చిదిద్దడం జరిగిందన్నారు.

## దశలవారీ చర్చల తర్వాతే నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తల అభిప్రాయాల సేకరణకు వేరువేరుగా అసెంబ్లీ నియోజకవర్గల వారీగ సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సోమవారం మేడ్చల్ నియోజకవర్గ సమావేశం జరిగినట్లు, అదే విధంగ జిల్లాలోని 14న కూకట్‌పల్లి నియోజకవర్గంలో, 16న కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో, 17న మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో, 18న ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల సమావేశాల తరువాత స్వీకరించిన ధరఖాస్తుల, అధ్యక్ష అభ్యర్థుల ఎంపికపై పార్టీ నాయకుల, కార్యకర్తల ద్వారా తెలుసుకున్న అభిప్రాయాలపై నివేదికను ఏఐసిసికి అందజేయటం జరుగుతుందని ఏఐసిసి కార్యదర్శి, జిల్లా ఎన్నికల పరిశీలకులు డాక్టర్ అంజలి నింబాల్కర్ తెలిపారు. ఇక మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు రాపోలు రాములు, మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, నాయకులు పత్తికుమార్‌లు మరి కొందరు డిసిసి అధ్యక్ష పదవి కోసం ధరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. దీనికి ముందుగానే డిసిసి ఆఫీస్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ కూడ డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

## పతకాల పంట

(మొదటి పేజీ తరువాయి)

క్రీడ పోటీలు ఒడిస్సా రాష్ట్రంలలోని భువనేశ్వర్ లో ఈ నెల 10 నుండి 14 వరకు ఈ పోటీలో కొనసాగుతున్నాయి. ఈ పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం తరుపున షాట్పుట్ విభాగంలో సాయి కిరణ్ పాల్గొన్నాడు. ఈ నెల 10 నుండి 12 వరకు క్వాలిఫికేషన్ రౌండ్ పోటీలు నిర్వహించగా 13న ఫైనల్ రౌండ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో షాట్ పుట్‌ను ఇతర రాష్ట్రాల క్రీడాకారుల కంటే అధికంగా 18.42 మీటర్ల దూరం విసిరి ప్రథమంగా నిలిచాడు. దీంతో సాయి కిరణ్ కు బంగారు పతకం వరించింది. దీంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం సాయి కిరణ్‌ను బంగారు పతకంతో సత్కరించారు.

## ఆరంభ శూరత్వం..ఆపై అలసత్వం

(మొదటి పేజీ తరువాయి)

రైతులు అంగట్లో కూరగాయలు అమ్మకుండా బెదిరింపులకు పాల్పడేవారు. పలుమార్లు గిరిజన మహిళలపై దాడులు కూడా జరిగాయి. ఈ కారణాల వల్ల రైతుబజార్ ఏర్పాటు చేసినా ఫలితం లేకుండా పోయింది. జీరో వ్యాపారుల జిమ్మిక్కులతో రైతు బజార్ కథ మూన్నాళ్ల ముచ్చటగా మిగిల్చారు. కానీ మూడేండ్లు గడుస్తున్నా ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంలా మిగిలిపోయింది. ఇప్పటికీ రైతులు, దళారులు, వ్యాపారులు నడిరోడ్లపై కూరగాయలు విక్రయిస్తున్నారు. నిత్యం వాహనదారులకు, పాదచారులకు అసౌకర్యంగా మారింది.

**అధికారుల్లో అరకొర సమాచారం**

అర్ధంతరంగా ఆగిపోయిన మార్కెట్ నిర్మాణం గురించి అధికారులకు సరైన సమాచారం లేకపోవడం గమనార్హం. మార్కెటింగ్‌శాఖకు సంబంధించిన ఇంటిగ్రెటెడ్ మార్కెట్ నిర్మాణ పనుల బాధ్యతలను మున్సిపాలిటీకి అప్పగించారు. రూ.7.50 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులను మూండేండ్ల క్రితమే నిలిపివేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ యాదగిరిని వివరణ కోరగా రెండు నెలల క్రితమే ఆయన బాధ్యతలు చేపట్టారు. తనకు పూర్తి వివరాలు తెలియవన్నారు. మున్సిపల్ ఇంజనీర్ ఖాజాను వివరణ కోరగా కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించనందున పనులు ఆగిపోయావని తెలిపారు. తనకూ పూర్తి సమాచారం లేదన్నారు. ఇప్పటి వరకు తాను కాంట్రాక్టర్‌ను అడగలేదని వివరణ ఇచ్చారు. సుదీర్ఘకాలంగా తాండూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న ఇంజనీరుకు సరైన సమాచారం లేకపోవడం గమనార్హం. కలెక్టర్ జోక్యం చేసుకొని ఇంటిగ్రెటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు సాగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**శంకర్‌పల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో సోమవారం పట్టణ పరిధిలో గల వీధి వ్యాపారస్తులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ.. దుకాణదారులు రోడ్డుకు అడ్డుగా పెట్టి వ్యాపారం చేయరాదని ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగించరాదని సింగిల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించబడిందని ప్లాస్టిక్ కవర్లను వాడరాదని అవగాహన కల్పించడం జరిగింది. నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానా లు విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వి అంజన్ కుమార్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బి ఆనంద్, వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.